T. PRABHAKAR
Film Director

Flat No.402, Chaitra Plaza,
Bandari Layout, Nizampet,
Hyderabad - 500090.
Phone: 98664 24254.

To,
**Sri. K.Chandrasekhar Rao,**
Chief Minister of Telangana State,
Telangana Chief Minister Camp Office,
Greenlands Road, Pragathi Bhavan,
Begumpet, Secunderabad - 500082.

Date: 27.05.2020

<u>విషయం: కరోనా నివారణ కొరకు తయారు చేసిన మందు గురించి విన్నపము.</u>

గౌరవనీయులైన ముఖ్యమంత్రివర్యులు శ్రీ కె. చంద్రశేఖరరావు గారికి, నా నమస్సులు.

నా పేరు టి. ప్రభాకర్, నేనొక రైతును మరియు సినిమా దర్శకుడిని. నేను కిష్కింధకాండ, బతుకమ్మ, తుపాకిరాముడు మొదలగు చలన చిత్రాలకు దర్శకత్వం వహించాను. సామాజిక ఇతివృత్తాలతో తీసిన రెండు సినిమాలకు నంది అవార్డులు కుడా వచ్చినవి.

ఈ టెక్నాలజీ యుగంలో ప్రపంచం మనిషి గుప్పెట్లో కొచ్చిందనుకున్నాం, కానీ మనిషి కరోనా వైరస్ గుప్పెట్లో చిక్కుకుని విలవిల లాడుతున్నాడు. లక్షల సంఖ్యలో ప్రాణాలు కోల్పోతుంటే దిక్కుతోచక ఏదో ఒక టీకా లేక మందు రాకపోతుందా అని బేలగా ఎదురు చూస్తున్నారు.

ప్రపంచవ్యాప్తంగా సైంటిస్టులు కోవిడ్ 19 నిర్మూలనకు మందులకోసం ముమ్మరంగా ప్రయోగాలు చేస్తున్న సమయంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ మైఖేల్ ర్యాన్, టీకా అందుబాటులోకి వచ్చినా గానీ కోవిడ్ ముప్పు ఎప్పటికీ పోకుండా ఉండవచ్చని ప్రకటన చేసారు. ఇక బ్రిటన్, ఇటలీ ప్రధాన మంత్రులు అసలు టీకానే రాదని క్రటించారు. కానీఇవన్నీ తప్పని నేను నిరూపిస్తాను.

రోగం ఒక చోట ఉంటే మందు వేరేచోట వేస్తే ఫలితం ఎలా వస్తుంది. అసలు చీడపురుగు చెట్టు వేరు దగ్గర ఉంది. పైన ఎన్ని మందులు కొట్టినా అది చావదు. మట్టిని త్రవ్వి ఆ పురుగుని తొలగించి సేంద్రియ ఎరువులు వేస్తేనే ఆ చెట్టు ఆరోగ్యంగా తయారై ఎలాంటి చీడ పురుగులనయినా తిప్పికొట్టగలుగుతుంది. అదేకదా ఇమ్యూనిటీ పవర్ అంటే. అది చెట్టుకేకాదు మనిషికి కూడా వర్తిస్తుంది.

దీని ఆధారంగానే నేచర్‌కి సంబంధించిన రెండు రకాల మందులున్నాయి. ఇవి సహజ సిద్ధమయినవి కావడంవలన మానవ శరీరంలోని కణాలు వీటిని ఏ ఆటంకాలు లేకుండా స్వీకరించి ఉత్తేజితమౌతున్నాయి. వెంటనే రియాక్ట్ అయి, అప్పటికే మన శరీరంలో ఎలాంటి వైరస్ కానీ, బ్యాక్టీరియా కానీ పేరుకుపోయివున్నా లేక కొత్తగా ప్రవేశించినా వాటితో ఫైట్ చేసి సమూలంగా నివారిస్తున్నాయి.

ఇప్పుడు నాకు 62 సంవత్సరాలు. ఈ నేచురల్ మెడిసిన్ వలన నా జీవితమే మారిపోయింది. పాత రోగాలు అన్నీ పోయి నాకు 30 సంవత్సరాల వయస్సులో ఉన్న ఇమ్యూనిటీ పవర్ వచ్చింది. ఇప్పుడు ఎటువంటి వైరస్‌నయినా ఎదుర్కొనే శక్తి నాకుంది.

నేనిప్పటివరకు ఈ విషయాలు తెలియజేయలేక పోవడానికి నాయొక్క వయస్సు, నాకు ఎటువంటి క్వాలిఫికేషన్లు లేక పోవడమే ప్రతిబంధకాలవుతూ వచ్చాయి.

అయ్యా! ఈ కరోనా వైరస్ పసి పిల్లలకు, వృద్ధులకు రావడం నా హృదయాన్ని కలిచివేస్తోంది. అలాగే వలస కూలీలు అనుభవిస్తున్న దుర్భర పరిస్థితులు కూడా నన్ను కదిలించినవి. ఈ పరిస్థితి ఇలా వుంటే కరోనాకు టీకా రాదనే ప్రటనలు విస్మయం గొలిపాయి. అందుకే నాకెటువంటి అర్హతలు లేకపోయినా, మానవత్వం అనే అర్హతతో మీ ముందుకు వస్తున్నాను. ప్రపంచాన్ని వణికిస్తున్న కరోనావైరస్‌ని నిర్మూలించడాన్ని సవాలుగా స్వీకరిస్తున్నాను.

అయ్యా! మీరు నేను చేయబోయే ప్రయత్నానికి అనుమతి ఇచ్చి ముందుకు నడిపించగలరని ప్రాధేయపడుచున్నాను. కొన్ని లక్షలమంది ప్రాణాలకు ముప్పు వాటిల్లకుండా కాపాడగలనను నమ్మకం నాకున్నది.

ముందుగా సైంటిస్టులు, డాక్టర్లు కరోనా వైరస్‌ని నా గొంతు ద్వారా కానీ ముక్కు ద్వారా కానీ ప్రవేశపెట్టినా, లేక కరోనా పేషంట్ల నుండి వ్యాపింప జేసినా నాదగ్గర వున్న సహజసిద్ధమయిన (నాచురల్) ఔషధంతో గొంతులోనే ఆ వైరస్‌ని నశింపచేస్తాను. దీనికి 4 నుండి 8 రోజులు షుమారుగా పడుతుంది. ఒకవేళ కరోనా వైరస్‌ని డైరెక్టుగా నా ఊపిరితిత్తులోనికి ప్రవేశపెడితే 8 నుండి 12 రోజులలో నా శరీరము నుండి పూర్తిగా తొలగించుకోగలను. తరువాత కరోనా ఆనవాళ్ళు కూడా లేకుండా నా శరీరము చేసుకోగలుగుతుంది. తరువాత నలుగురు కరోనా పాజిటివ్ పేషంట్లకు ఈ ఔషధాన్ని ఇవ్వవలసినదిగా కోరుతున్నాను. వారి శరీరంలోనుండి కూడా కరోనా వైరస్‌ని సంపూర్ణంగా తొలగించి పరిపూర్ణ ఆరోగ్యవంతుల్ని చేసి చూపిస్తాను.

అయ్యా, ఈ మందులకు ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేవు. వందల కోట్లు బడ్జెట్లు అవసరం లేదు. నెలలు సంవత్సరాలు టైమ్ వేస్టు లేదు. ప్రతి క్షణం భయంతో బ్రతకాల్సిన అవసరం అంతకన్నా లేదు. వీటన్నింటికీ పూర్తి భాధ్యత వహించుటకు నేను సిద్ధంగా ఉన్నాను.

గౌరవనీయులైన ముఖ్యమంత్రివర్యులు శ్రీ కె. చంద్రశేఖరరావు గారు
ఇటువంటి అత్యవసర ప్రమాదకరమైన పరిస్థితులలో

**నా వయస్సు చూడకండి - నా ఇమ్యూనిటీ పవర్ చూడండి.**
**నా అర్హత చూడకండి - నా అనుభవం చూడండి**
**అనుమతి ఇవ్వండి - యుద్ధంలో గెలిచి చూపిస్తాను.**


ఇట్లు

T. Babu

**(టి. ప్రభాకర్)**
ఇంటి నెం.402, చైత్రా ప్లాజా,
బండారి లే అవుట్, నిజాంపేట్,
హైదరాబాద్ - 500090.
ఫోన్: 98664 24254.


Date: 27.05.2020
Place: Hyderabad